నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
మంగళవారం | 27 ఆగస్టు 2024 పేజీలు 8

# గణపతి స్వామి ప్రసన్న స్వరూపుడు

- బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖశర్మ



ప్రవచన కార్యక్రమంలో బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖశర్మ

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** గణపతి స్వామి ప్రసన్న స్వరూపుడని, త్వరగా అనుగ్రహిస్తాడు కనుక ఆ స్వామిని క్షిప్రప్రసాద గణపతి అంటారని బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖశర్మ తెలిపారు.ధార్మిక కార్యక్రమాల్లో భాగంగా శ్రీశైల దేవస్థానం ఆధ్వర్యంలో చేపట్టిన తొమ్మిది రోజుల 'గణపతి గాథలు' ప్రవచనాలు మూడవ రోజు సోమవారం కొనసాగాయి. ముందుగా ఆలయ సంప్రదాయాన్ని అనుసరించి జ్యోతి ప్రజ్వలన చేశారు.తరువాత ప్రవచకులు ప్రవచాన్ని ప్రారంభించారు.ఆయన మాట్లాడుతూ..పరమేశ్వరుడికి త్రిపురాసుర సంహారం సమయంలో వచ్చిన విఘ్నాలను తీర్చి హేరంబ గణపతిగా పిలువబడ్డాడని పురాణాలు చెబుతున్నాయని అన్నారు.

మిగతా 2లో

## శ్రీ కృష్ణం వందే

# జగద్గురుమ్

- భక్తి..జ్ఞానం..యోగం గురించి చెప్పిన శ్రీ కృష్ణ పరమాత్మ



శ్రీకృష్ణ అవతారంలో
శ్రీసీతా సమేత రామలక్ష్మణులు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** శ్రావణ మాసంలో అత్యంత భక్తిభావంతో...ఆధ్యాత్మిక మార్గంలో శ్రావణమాసాన్ని జరుపుకుంటారు. ముఖ్యంగా ఈ మాసంలో శ్రావణ శుక్రవారాలు వరలక్ష్మీ వ్రతంతో పాటు మరో విశేషం కూడా ఉంది. ఈమాసంలోనే జగద్గురువు శ్రీకృష్ణుని జన్మదినం జరుపుకుంటారు. సోమవారం శ్రీకృష్ణుడు పుట్టిన శుభదినం. శ్రీకృష్ణాష్టమి..కృష్ణ జన్మాష్టమి అని

మిగతా 2లో



స్వామివారి హారతులు తీసుకుంటున్న భక్తులు

- భారీగా తరలివచ్చిన ప్రజలు
- యాదవ సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ
- భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు
- ఆకట్టుకున్న చిన్నారుల వేషధారణలు,ఉట్టి కార్యక్రమాలు



స్వామిని ప్రత్యేకంగా అలంకరించిన దృశ్యం



కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా ఉట్టి కొడుతున్న రాజ్యసభ మాజీ సభ్యులు టీ జీ. వెంకటేష్

## అంగరంగ వైభవంగా

# శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



యాదవ సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**కర్నూలుకల్చలర్,మేజర్ న్యూస్:** కర్నూలు నగరంలో సోమవారం శ్రీకృష్ణాష్టమి వేడుకలు అత్యంత అంగరంగ వైభవంగా జరిగాయి. ఆలయాలకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. యాదవ సంఘం ఆధ్వర్యంలో నాయకులు నగరంలోనిరుక్మిణిసమేత శ్రీకృష్ణుడి దేవాలయం నుంచి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ లో చిన్నారులు వేసిన శ్రీకృష్ణ, గోపిక వేషధారణలు ఆకట్టుకు న్నాయి. అనంతరం ఉట్టి కొట్టే కార్యక్రమాం నిర్వహించారు. ఇస్కాన్ టెంపుల్‌లో నిర్వహించిన వేడుకల్లో మంత్రిటీజీ, రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్, పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి, ప్రముఖులు పాల్గొన్నారు. స్వామి వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదే విధంగా పలు పాఠశాలల్లో శ్రీకృష్ణాష్టమి వేడుకలను నిర్వహించారు. చిన్నారులు వేసిన శ్రీకృష్ణ, గోపికల వేషధారణలు ఆకట్టుకున్నాయి.

## శ్రీశైలం జలాశయానికి

# మళ్లీ పెరిగిన వరద నీరు

- ఇన్ ఫ్లో 1,32,281 క్యూసెక్కులు
- అవుట్ ఫ్లో 66,051 క్యూసెక్కులు
- డ్యామ్ నీటిమట్టం 883.90 అడుగులు
- రెండు విద్యుత్ కేంద్రాల్లో 24.716 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి

2లో



# శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకల్లో మంత్రి టీజీ.భరత్

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** కర్నూలు నగరంలో అంతర్జాతీయ కృష్ణచైతన్య సంఘం(ఇస్కాన్) ఆధ్వర్యంలో జరిగిన శ్రీకృష్ణాషష్టమి వేడుకల్లో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణ జన్మాష్టమి పురస్కరించుకొని జగన్నాథ, బలదేవ, సుభద్రమాయిలకు ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇస్కాన్ సంస్థ ప్రతినిధులు మంత్రి

మిగతా 2లో



పూజలు నిర్వహిస్తున్న మంత్రి టీజీ భరత్

## సర్వజన ఆసుపత్రిలో

# రోగులతోనే చాకిరి



2లో

చికిత్సకు వచ్చిన రోగులే బెడ్‌షీట్లను వేసుకుంటున్న దృశ్యం

## అక్కాజమ్మా చెరువుకు

# లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీటి విడుదల

2లో

సూర్య



## శ్రీశైలం జలాశయానికి మళ్లీ పెరిగిన వరద నీరు

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** కృష్ణానది పరివాహక ప్రాంతాల నుండి శ్రీశైల జలాశయానికి మళ్ళీ వరద నీటి ప్రవాహం పెరిగింది.ఎగువన వర్షాలు కురుస్తుండటంతో వరద ప్రవాహం కొనసాగుతుంది.జూరాల ప్రాజెక్టు గేట్ల ద్వారా 98,088 క్యూసెక్కులు, విద్యుత్ ఉత్పత్తి ద్వారా 31,913 క్యూసెక్కులు, సుంకేసుల ప్రాజెక్టు నుంచి 22,080 క్యూసెక్కులు మొత్తంగా 1,32,281 క్యూసెక్కుల వరద నీరొచ్చి శ్రీశైల జలాశయానికి చేరింది.దీంతో సోమవారం మధ్యాహ్నం 3 గంటల సమయానికి డ్యామ్ నీటి మట్టం 883.90 అడుగులుగా నీటి నిల్వ సామర్థ్యం 209.1579 టీఎంసీలుగా నమోదైంది. కుడి,ఎడమ గట్టు భూగర్భ జల విద్యుత్ కేంద్రాలో ముమ్మరంగా విద్యుత్ ఉత్పత్తి చేస్తూ 66,051 క్యూసెక్కుల నీటిని నాగార్జునసాగర్కు విడుదల చేశారు.కాగా జలాశయం బ్యాక్ వాటర్ ద్వారా పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ కు 30 వేల క్యూసెక్కులు,మహాత్మా గాంధీ కలవకుర్తి ఎత్తిపోతల పథకానికి 1,196 క్యూసెక్కులు హెచ్ ఎన్ఎస్ ఎస్ కు 1,460 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు.గడచిన 24 గంటల వ్యవధిలో ఆంధ్ర కుడిగట్టు జల విద్యుత్ కేంద్రంలో జలాశయం నుంచి 15,825 క్యూసెక్కుల నీటిని వినియోగించుకొని 7.893 మిలియన్ యూనిట్లు,తెలంగాణ ఎడమ గట్టు భూగర్భ జల విద్యుత్ కేంద్రంలో 37,346 క్యూసెక్కుల నీటిని వినియోగించుకొని 16.823 మిలియన్ యూనిట్లో విద్యుత్ను ఉత్పత్తి చేశారు మొత్తంగా రెండు విద్యుత్ కేంద్రాల్లో 24.716 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి చేసే రెండు రాష్ట్రాల గ్రిడ్ కు అందించారు.ఇదే వరద ప్రవాహం కొనసాగితే డ్యాం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులకు చేరుకుంటే డ్యాం గేట్లను ఎత్తి నీటిని విడుదల చేసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

## గణపతి స్వామి ప్రసన్న స్వరూపుడు

(మొదటి పేజి తరువాయి)

కేవలం గణపతి నామాన్ని జపించినంతనే ఆయన అనుగ్రహిస్తాడని,ఈ నామ జపమే గణపతి ఆరాధనలో అత్యంత ముఖ్యమైన విధానమని ఆగమాలు,అనేక పురాణాలు పేర్కొన్నాయని అన్నారు.గణపతి అవతారాలలో నర్తన గణపతి రూపం ఎంతో విశేషమైన అవతారమని,ఈ గణపతినే నృత్య గణపతిగా ఆరాధిస్తున్నామని,ఈ గణపతిని ఆనందదాయకుడిగా ముద్గల,గణేశ పురాణాలు వివరిస్తున్నాయని అన్నారు.శ్రీశైల సంబంధిత గణపతి గాథలను,క్షేత్ర వైభవాన్ని, సనాతనధర్మం,వైదిక ఆచారాలకు సంబంధించిన పలు అంశాలను కూడా ఆయన వివరించారు.

## శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో మంత్రి టీజీ.భరత్

(మొదటి పేజి తరువాయి)

టీజీ.భరత్ను సన్మానించి జ్ఞాపిక అందజేశారు. ఈ సందర్భంగా ఇస్కాన్ సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ కర్నూలు నగరంలో ఇస్కాన్ సంస్థ అభివృద్ధికి మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్, రాష్ట్ర మంత్రి టీజీ భరత్ సహకారం అందిస్తున్నారన్నారు. శ్రీకృష్ణతత్వానిన ఇస్కాన్ సంస్థ ప్రపంచవ్యాప్తంగా ప్రచారం చేస్తుందని వివరించారు. టీజీ కుటుంబానికి శ్రీకృష్ణ పరమాత్ముని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని వారు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.

## శ్రీకృష్ణం వందే జగద్గురుమ్

(మొదటి పేజి తరువాయి)



శ్రీకృష్ణ మందిరంలో కొలువై ప్రత్యేక అలంకరణలో శ్రీకృష్ణ పరమాత్మ

కూడా పిలుస్తారు. కృష్ణాష్టమి రోజు తల్లులు యశోదలుగా, పిల్లలు కృష్ణయ్యలు, గోపికలుగా తమ పిల్లలను వస్త్రధారణ చేసి పండుగను అత్యంత ఉత్సాహంగా జరుపుకుంటారు. ఎవరైతే కృష్ణుని పూజిస్తారో సకల సౌభ్యాగాలు లభిస్తాయని ప్రధానంగా నమ్ముతారు. సంతానలేమితో బాధపడే వారు ఈరోజు కృష్ణుని పూజిస్తే బుడిబుడి అడుగుల చిన్నారి కృష్ణుడు తమ జీవితంలోను అడుగుపెడతారని భావిస్తారు. కృష్ణాష్టమి రోజు ఉదయాన్నే లేచి అభ్యంగన స్నానమాచరించి గుమ్మాలకు మామిడి తోరణాలు కట్టి పసుపు కుంకుమలతో గడపలను పూజించి కృష్ణయ్యను ఇంటిలోకి ఆహ్వానిస్తూ కృష్ణుడి పాదాలు వేస్తారు. చిన్ని కృష్ణుని విగ్రహా నికి పంచామృతాలతో అభిషేకం చేసి ఆ తరువాత గోరువెచ్చని నీటితో అభిషేకం చేసి చక్కగా పట్టు వస్త్రాలు కట్టి ఆభరణాలు పెట్టి అలంకరించారు. ఆపై స్వామికి ఇష్టమైన తులసీదళాల మాలను మెడలో వేస్తారు. కృష్ణయ్యను ఊయలలో ఉంచి లాలిపాటలతో పూజలు చేశారు. శాస్త్రం ప్రకారం కృష్ణాష్టమి రోజున 102రకాల పిండివంటలు చేయాలని, ఆరు రకాల పానీయా లు తయారు చేసి నైవేద్యం పెట్టాలని చెబుతారు. అయితే ఎక్కువగా వెన్న, పాలు, పెరుగు, బెల్లం, శనగపప్పు, అటుకులు వంటి వాటిని కృష్ణుడికి నైవేద్యంగా నివేదన చేస్తారు. అలాగే కృష్ణుడికి ఉట్టి కొట్టే సంబరం ఉండడంతో యువతలో ఉత్సాహం నింపడానికి ఉట్టికొట్టే సంప్ర దాయం కొనసాగుతున్నది. నంద్యాల పట్టణంలోని గాంధీచౌక్ వద్ద వెలసిన శ్రీకృష్ణ మందిరంలో వెలసిన శ్రీకృష్ణ పరమాత్మను అత్యంత సుందరంగా అలంకరించి పంచామృతాలతో అభిషేకించారు. పద్మావతినగర్లో వెలసిన శ్రీకృష్ణ మందిరంతో పాటు రామాలయంలో కూడా స్వామివార్లకు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు సుధీంద్రాచారి మాట్లాడుతూ విష్ణుమూర్తి 8వ అవతారం శ్రీకృష్ణ అవతారమని ధర్మాన్ని రక్షించడానికి మానవాళిని సంరక్షించడానికి విష్ణుమూర్తి శ్రీకృష్ణ అవతారం ఎత్తారన్నారు. గోవర్ధన గిరిధారిగా, కాళీయమర్ధనుడుగా, గోపికాలోలుడిగా అనేక పేర్లతో శ్రీకృష్ణ ప్రపంచానికి అద్భుతమైన భగవద్గీత ద్వారా తను ఎవరో తెలుసుకోవడానికి సందేశాన్ని అందజేశారన్నారు. భగవద్గీత తను ఎందుకు పుట్టారో తెలియజేసే గొప్ప గ్రంథం అన్నారు. భగవద్గీత చదవడం వల్ల జ్ఞానం, కర్మం, నిష్కామ కర్మయోగం, భక్తి లభిస్తాయని దీనివల్ల మానవుడిలో అశాంతి తొలగి శాంతి లభించి మోక్షానికి అర్హుడవుతాడన్నారు. ప్రపంచానికి జ్ఞానాన్ని అందించిన జగద్గురువు శ్రీకృష్ణపరమాత్మ అన్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు ఏర్పాటు చేశారు.

# సర్వజన ఆసుపత్రిలో రోగులతోనే చాకిరి

- జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో సిబ్బంది నిర్వాకం
- చికిత్సకై వచ్చిన వారి కుటుంబీకులకు సదుపాయాలు కరువు
- ప్రత్యేక భవనం నిర్మించాలి



చికిత్సకు వచ్చిన రోగులే బెడ్‌షీట్లను వేసుకుంటున్న దృశ్యం

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** జిల్లాలోని సర్వజనాలు చికిత్సకై జిల్లా సర్వజన ఆసుపత్రికి పేదలు, బడుగు బలహీన వర్గాలతో మధ్య తరగతి కుటుంబీకులు సైతం వస్తుంటారు. ప్రైవేట్ ఆసుపత్రులలో వేలకు వేలు డబ్బులు పెట్టలేక ప్రభుత్వ ఆసుపత్రికి వస్తే ఆసుపత్రి సిబ్బంది మాత్రం చికిత్సకు వచ్చిన రోగులతోనే చాకిరి చేయించుకుంటున్నారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నంద్యాల జిల్లాకే తలమానికంగా అన్ని హంగులతో అత్యాధునిక పరికరాలతో ఏర్పాటైన నంద్యాల జిల్లా ఆసుపత్రికి ప్రతిరోజూ జిల్లాలోని అన్ని ప్రాంతాల నుంచి ప్రజలు వస్తుంటారు. అయితే ఇక్కడి సిబ్బంది వచ్చిన రోగులతో ఇష్టానుసారంగా మాట్లాడడం, డిశ్చార్జి అయినప్పుడు డబ్బులను పిండి వసూలు చేయడం తదితర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఆసుపత్రి ఉన్నతాధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తుండడంతో సిబ్బంది తమ ఇష్టానుసారంగా ప్రవర్తిస్తున్నారని రోగులు వాపోతున్నారు. తెలుగుదేశం ప్రభుత్వం వస్తే మంచి రోజులు వస్తాయని... పరిపాలనా ధ్యక్షుడిగా పేరు తెచ్చుకున్న సీఎం చంద్రబాబునాయుడుకు చెడ్డపేరు వచ్చేలా సిబ్బంది ప్రవర్తిస్తున్నారని పేర్కొంటున్నారు. పేదలకు ప్రత్యేకంగా ఉన్న వార్డులో ఉన్నతాధికారులు చిన్నచూపు ఉందేమో ఏమో గాని ఆ వార్డును మాత్రం తనిఖీలు చేయడం లేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. జనరల్ వార్డులో రోగికి సంబంధించిన బెడ్‌షీట్‌లను వేసుకోవాలని సిబ్బంది హుకూం జారీ చేస్తున్నారని తెలిపారు. ఆ బెడ్‌షీట్‌ను మార్చాలంటే వారే తెచ్చుకుని మార్చుకోవాల్సిన దుస్థితి నెలకొంది. జనరల్ వార్డు ఆసుపత్రి వెనక భాగం ఉండడం...వైద్య ఉన్నతాధికారుల తనిఖీ లోపంతో సిబ్బంది నిర్లక్ష్యం అంతాఇంతా కాదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. జనరల్ వార్డులో ఎక్కువగా పేదలు ఉంటారన్న నిర్లక్ష్యంతో సిబ్బంది వార్డును కూడా సరిగ్గా శుభ్రం చేయకపోవడంతో దోమలబెడదతో వద్దురా బాబో ఈదవాఖానా అంటూ బెంబేలెత్తుతున్నారు. అలాగే ఎన్ని ప్రభుత్వాలు మారినా ఆసుప త్రిలో రోగితో పాటు వచ్చిన వారికి సరైన సదుపాయం కల్పించకపో వడంతో వారి బాధలు వర్ణాణాతీతం. కూర్చోవడానికి సరైన టేబుళ్లు లేకపోవడంతో నిలబడాల్సిన పరిస్థితి నెలకొందని వాపోతున్నారు. ఇప్పటికైనా న్యాయశాఖ మంత్రి ఫరూక్, జిల్లా వైద్య ఉన్నతాధికారులు స్పందించి ఆసుపత్రిలో సదుపాయాలపై క్షుణ్ణంగా పరిశీలించి రోగులకు సరైన వైద్య సేవలు అందేలా చూడాలని కోరుతున్నారు.

## అక్కాజమ్మా చెరువుకు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీటి విడుదల

**నీటిని విడుదల చేసిన మంత్రి బీసీ.**
**గత పాలకుల నిర్లక్ష్యంతోనే ఆలస్యం**
**రెండు చోట్ల రూ.30 లక్షలతో లిఫ్ట్ ఇరిగేషన్ పనులు**



నీటిని విడుదల చేస్తున్న దృశ్యం



మంత్రి బి.సికి స్వాగతం పలుకుతున్న మైనర్ ఇరిగేషన్ ఎ.ఈ

**బనగానపల్లెమేజర్,న్యూస్:** బనగానపల్లె మండల పరిధిలోని చెరువపల్లె గ్రామానికి అక్కాజమ్మా చె రువుకు ఎస్.ఆర్.బి.సి నుండి లిఫ్టు ఇరిగేషన్ ద్వార బి.సి జనార్థన్ రెడ్డి విడుదల చేశారు. వారు గ్రామానికి చేరుకోగానే గ్రామ టీడీపీ నాయకులు , కార్యకర్తలు, రైతులు అధికారుల సమక్షంలో వారికి ఘనస్వాగతం పలికారు. వారిని పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి బి.సి జనార్థన్ రెడ్డి మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రైతుల కోసం ఎంతో ప్రాధాన్యతను ఇచ్చి వాటిని తీసుకొచ్చామని సంఘపట్నం చెరువు దద్దనాల చెరువు లిఫ్టు ఇరిగేషన్ ద్వార నీరు అందించామన్నారు. గత పాలకుల నిర్లక్ష్యంతో పనులు ఆలస్యం కావడమేకాకుండా ఎన్నికలు సమీపిస్తున్నవేళ పనులు పూర్తి చేశామని చెప్పారే తప్ప చాలా పనులు అసంపూర్తిగా ఉన్నాయన్నారు. మళ్లీ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పనులన్నింటిని పూర్తిస్థాయిలో సిద్ధం చేసి వాటిని ప్రారంభించామన్నారు. గత ప్రభుత్వంలో లిఫ్టు ఇరిగేషన్ తీసుకొని రావాలని కర్రా గిరిజకు వినతీపత్రాలు అందించినా కూడా అసమర్థ ప్రభుత్వం వారికి సహకరించలేదన్నారు. ఈరోజు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కేంద్ర ప్రభుత్వ సహకారంతో నదుల అనుసంధానానికి ముందడుగు వేశారని అన్నారు. అలాగే చెరువులకు నీళ్లను అందించడం ద్వార భూగర్భజలాలు పెరిగి త్రాగు, సాగునీటికి కొరత లేకుండా రైతులు పంటలు పండించుకొని సస్యశామలంగా ఉంటాయని దీని ద్వార భూములు కూడా సాగులోకి వస్తాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనర్ ఇరిగేషన్ ఎ.ఈ రామ్మోహన్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు అంబాల రామకృష్ణా రెడ్డి, శరత్, తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇస్కాన్ సంస్థ సేవలు అభినందనీయం

– రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్



టీజీ వెంకటేష్‌ను సన్మానిస్తున్న ఇస్కాన్ సంస్థ ప్రతినిధులు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** శ్రీకృష్ణతత్వాన్ని ప్రపంచవ్యాప్తంగా అంతరాజతీయ కృషచైతన్య సంఘం(ఇస్కాన్‌సంస్థ) ప్రచారం చేయడం అభినందనీయమని రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. నగరంలోని ఇస్కాన్ టెంపుల్‌లో సోమవారం నిర్వమించిన శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జగన్నాథ బలదేవ, సుభద్రమాయిలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇస్కాన్ సంస్థ ప్రతినిధులు టీజీ వెంకటేస్‌ను సన్మానించి జ్ఞాపిక అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మన సంస్కృతి సంప్రదాయల గొప్పతనాన్ని తెలియజేసేందకు ఇలాంటి కార్యక్రమాలు దోహదం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఇస్కాన్ సంస్థ ప్రతినిధులు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## చిన్మయ మిషన్‌కు శంకర్‌శర్మ విరాళం



విరాళం అందజేస్తున్న దృశ్యం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** నగరంలోని చిన్మయమిషన్‌లో కర్నూలుకు చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ శంకర్‌శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్మయ మిషన్ చిన్నారులకు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడంలో ఎంతగానో కృషి చేస్తుందన్నారు. విద్యార్థులు చిన్నతనం నుంచే మంచి అలవాట్లు అలవర్చుకుంటే భవిష్యత్తులో మంచిమార్గంలో నడుస్తారన్నారు. అనంతరం చిన్మయ మిషన్ భవనం నిర్మాణం కోసం రూ.లక్ష విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో చిన్మయ మిషన్ సేవ కులు సుప్రియానంద, సరస్వతి, ఆవోపా నాగేశ్వరరావు, మురళి పాల్గొన్నారు.

# బనగానపల్లె పోస్టాఫీసులో చోరీకి యత్నం

## – విఫలమైన దొంగల ప్రయత్నం



అధికారుల సమక్షంలో నగదును పరిశీలిస్తున్న దృశ్యం

**బనగానపల్లె, మేజర్‌న్యూస్‌:** బనగానపల్లె ఉప తపాల కార్యాలయం నందు ఆదివారం రాత్రి దుండగులు చోరీకి యత్నించి విఫలమైన ఘటన చోటుచేసుకుంది. బనగానపల్లె పట్టణంలోని ఆస్థానం సమీపంలో ఉన్న ఉప తపాల కార్యాలయం నందు గుర్తు తెలియని వ్యక్తులు వెనుక డోరుకు ఉన్న తాళాలను పగులగొట్టి లోపలికి వెళ్లారు. సోమవారంనాడు ఉదయం సోమవారం ఉదయం పనిమనిషి వెళ్లి చూడగా అప్పటికే డోరు తెరిచి ఉండటంతో ఆమె పోస్టల్ అధికారులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న ఇంచార్జి. పోస్టుమాస్టర్ దస్తగిరి రెడ్డి, ట్రెజరర్ నాగరాజులు పోలీసులకు సమాచారం అందించడంతోపాటు పోస్టల్ ఎస్పీ శ్రీనివాసులు, ఎ.ఎస్.పి కృష్ణమూర్తిలకు సమాచారం అందించారు. వారు వచ్చి పరిశీలించారు. క్లూస్ టీం మరియు డాగ్ స్వాడ్‌లు రంగంలోకి దిగాయి. అయితే అధికారుల సమక్షంలో నగదు పరిశీలించగా దొంగలకు నగదు ఏమీ దొరకలేదని దాదాపుగా 8లక్షలకు పైగా ఉన్న నగదు అలాగే ఉండటంతో పోస్టల్ అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటనపై బనగానపల్లె సి.ఐ క్రిష్ణయ్య మాట్లాడుతూ బనగానపల్లె పోస్టాఫీసు నందు గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి యత్నించారని అయితే అక్కడి నుండి ఎటువంటి నగదు దొంగించబడలేదని జరిగిన ఘటనపై విచారణ చేస్తున్నామని వారు తెలిపారు.

### ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో

# ఐదు వీల్ చైర్స్ విరాళం



**బేతంచెర్ల మేజర్ న్యూస్ :** బేతంచెర్ల మండల పరిధిలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామ సమీపంలో వెలసిన ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన శ్రీ మద్దిలేటి స్వామి క్షేత్రానికి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ గోవిందరెడ్డి సెక్రటరీ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఐదు వీల్ చైర్స్ లను ఆలయ ఈవో ఏం. రామాంజనేయులుకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నడవలేని భక్తులకు మరియు వృద్ధులకు శ్రీ స్వామివారి దర్శనం సులభతరం చేయుటకు వీల్ చైర్స్ ను అందించినట్లు వారు తెలిపారు.

# శ్రీ శారద పీఠంలో కృష్ణాష్టమి వేడుకలు

### – కార్యక్రమంలో పాల్గొన్న శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా దంపతులు



స్వామివారి ఆశీస్సులు పొందుతున్న ఎమ్మెల్యే దంపతులు

**బండిఆత్మకూరు, మేజర్‌న్యూస్:** కృష్ణాష్టమిని పురష్కరించుకొని బండి ఆత్మకూరు మండల పరిధిలోని కాకనూరు గ్రామంలో ఉన్న శ్రీ శారద పీఠంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిపారు. శారద పీఠం పీఠాధిపతులు శ్రీ శివయోగేంద్ర సరస్వతి స్వామివార్లు అష్టమిని పురష్కరించుకొని శారద పీఠ ం నందు హోమాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అంతేగాకుండా పీఠాధిపతుల జన్మదినం కూడా కలిసి రావడంతో పీఠం నందు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆయన సతీమణి బుడ్డా శైలజమ్మలు పాల్గొని పీఠాధిపతుల ఆశీస్సులు పొందారు. అనంతరం శ్రీ శారద పీఠం నందు భక్తులందరికీ భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు



రాంపురంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** మండలంలోని తుగ్గలి, రాంపురం, రామలింగంపల్ల గ్రామాల్లో సోమవారం శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఆయా గ్రామాల ప్రజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. రామలింగయ్యపల్లె గ్రామంలో త్రైతసిద్ధాంతం ప్రబోధ సేవా సమితి, ఇందూ జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా మాజీ జడ్పీ చైర్మన్ బత్తిన వెంకటరాముడు, మాజీ ఎంపీపీ కొమ్ము వెంకటేష్, సర్పంచ్ సలహాదారుడు వెంకటపతి, స్థానిక వైసీపీ నాయకులు తిమ్మారెడ్డి, నాగిరెడ్డి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలో స్వామి విగ్రహానికి ఊరేగించారు. రాంపురం గ్రామంలో కూడా వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామంలో యువకులు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకున్నారు. అనంతరం ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాదవ శ్రీకృష్ణ ఉత్సవ కమిటీ సభ్యులతోపాటు యాదవులు గంగాదర్, కొనకొండ్ల వీరభద్రి, రామాంజనేయులు పాల్గొన్నారు.




# బోల్తాపడిన మీనాక్షి ట్రావెల్ బస్సు

### దాదాపు 30 మందికి పైగా గాయాలు



ప్రమాదంలో దెబ్బతిన్న బస్సు

**హాలహర్వి, మేజర్‌న్యూస్:** హాలహర్వి మండలం సరిహద్దుల్లో కర్ణాటక రాష్ట్రం ఎర్రగుడి సమీపంలో ప్రైవేట్ మీనాక్షి ట్రావెల్స్ కు చెందిన బస్సు ముందు వెళ్తున్న బైక్ ను తప్పించబోయి రోడ్డుపక్కనున్న గుంతలోకి బోల్తాపడింది. బస్సులో ఆదోని, ఆలూరు నుండి ప్రయాణిస్తున్న దాదాపు 40 మంది ప్రయాణికులు ఉండగా 30 మందికి పైగా స్వల్ప గాయాలు అయినట్లు తెలిపారు. కర్ణాటక కు చెందిన కె. ఏ.38.4759 నంబర్ గల మీనాక్షి ట్రావెల్ అను బస్సు ఆదోని నుండి ఆలూరు,మోకా మీదుగా బళ్లారికి రోజు సర్వీసు చేపడుతుంది. అయితే ఏపీ సరిహద్దు దాటిన వెంటనే ఎర్రగుడి సమీపంలో బస్సు బోల్తాపడింది.కర్ణాటక పోలీసులు కేసు నమోదు చేసుకున్నట్లు తెలిపారు.

# గోర్లగుట్ట గ్రామంలో ఉరి వేసుకొని వ్యక్తి మృతి

**బేతంచెర్ల మేజర్ న్యూస్ :**బేతంచెర్ల మండల పరిధిలోని గోర్లగుట్ట గ్రామంలో బోయినపల్లి హనుమంతు అనే వ్యక్తి సోమవారం తెల్లవారుజామున ఆత్మహత్య చేసుకుని మృతి చెందాడు. గ్రామానికి చెందిన హనుమంతుకు అంకిరెడ్డి పల్లె గ్రామానికి చెందిన చిన్న కులయమ్మ తో పది సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి సంతానం లేకపోవడం, కడుపునొప్పితో బాధ పడేవాడని పోలీసులు తెలిపారు. గత వారం రోజుల క్రితం భార్య పుట్టింటికి వెళ్లడంతో ఇంట్లో ఎవరూ లేని సమయంలో జీవితం పై విరక్తి చెంది ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు చుట్టుపక్కల వారు తలుపులు తెరిచి చూడగా అప్పటికే మృతి చెందడంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. హెడ్ కానిస్టేబుల్ షేక్షవాలి ఘటన స్థలానికి వెళ్లి ఆత్మహత్య గల కారణాలను అడిగి తెలుసుకుని , పోస్టుమార్టం నిమిత్తం బనగానపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఆటో బోల్తా.. ముగ్గురికి తీవ్ర గాయాలు





**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండల పోలీసు స్టేషన్ పరిధిలోని నౌలకల్ గ్రామానికి సమీపంలో ఉన్న బ్రిడ్జి వద్ద సోమవారం ఉదయం ఆటో బోల్తాపడి ముగ్గురికి తీవ్ర రక్త గాయాలయ్యాయి. భాధి తులు, గ్రామస్థులు అందించిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఎమ్మిగనూరు పట్టణానికి చెందిన ఈరమ్మ తో పాటు మరికొందరు కలిసి ఆటోలో ఎక్కి ఆదివారం సాయంత్రం ఉరుకుంద ఈరన్న స్వామి దర్శనం కోసం ఆటో లో వెళ్లినట్లు తెలిపారు. స్వామి దర్శనం చేసుకొని సోమవారం ఉదయం దేవాలయం నుండి అదే ఆటోలో తిరిగి ఎమ్మిగనూరు పట్టణానికి బయలు దేరి నౌలకల్ గ్రామానికి సమీపంలో ఉన్న క్రాస్ రోడ్డును ఎక్కితుండగానే ఆటో బోల్తా పడడంతో ఆటోలో ఉన్న వారు కింద పడడంతో అందులో ముగ్గురికి తీవ్ర రక్తాగాయలైనట్లు భాదితులు తెలిపారు. ఇంకా పూర్తి వివరాలు అందాల్సి ఉన్నాయి.

# వైభవంగా శివునికి పూజలు

కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్: కర్నూలు నగరంలోని శివాలయాల్లో సోమవారం పండితులు వేదమంత్రాలతో శివునికి అభిషేకాలు చేసి పూజలు నిర్వహించారు. శ్రావణమాసం మూడో సోమవారం పురస్కరించుకొని ప్రజలు, భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. స్వామి వారిని మారేడు దళాలు, మల్లెలలు, చామంతి పువ్వులతో అలంకరించారు. నగేశ్వరస్వామి ఆలయం, కైలాసగిరిఆలయంలో, చౌరస్తాలో శివాలయంలో భక్తులు పూజలు చేశారు.

# రైతుల పక్షపాతి బాలనాగిరెడ్డి

- బుగేని చెరువు అధికారుల అనుమతితోనే కట్టాం
- వానదేవుడు వల్ల నష్టం జరిగి ఉండవచ్చు
- అసత్య ఆరోపణలు మానుకోండి



సమావేశంలో మాట్లాడుతున్న వైకాపా నాయకులు

**కోసిగి, మేజర్‌న్యూస్:** రైతుల అభివృద్ధికి ఆర్థికంగా ఎదిగేందుకు రైతులకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి రైతుల సంక్షేమం కొరకు రైతుల పక్షపాతిగా ఉండడమే ఎమ్మెల్యే బాలనాగరెడ్డి లక్ష్యమని ఎంపిపి లవకుశ ఈరన్న, వైకాపా నాయకులు బసిరెడ్డి అన్నారు. బుగేని చెరువు నిర్మాణంపై అసత్య ఆరోపణలు మానుకోవాలని సూచించారు. కోసిగి గ్రామానికి తాగునీటి సమస్య దృష్టిలో పెట్టుకొని ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, ధరణీధర్‌రెడ్డి, మురళీరెడ్డి బుగేని చెరువు స్టోరేజ్ ట్యాంక్ నిర్మాణానికి కృషిచేశారన్నారు. స్టోరేజ్‌నుండి తాగునీటి కొరకు పనులు చేశామని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మరమత్తు పనులు చేశామన్నారు. అయితే వానదేవుడు కురువడం వల్ల పంటపొలాల్లోకి నీరు వెళ్ళాయని రైతులను బాధపెట్టాల్సిన, నష్టంచేయాల్సిన అవసరం బాలనాగరెడ్డికి లేదన్నారు. అలాగే రైతులు నష్టపోయారని తెలిసిన వెంటనే ఎమ్మెల్యే బాలనాగరెడ్డి ఆదేశాల మేరకు పనులు చేపట్టామన్నారు. చెరువు నిర్మాణంకు అధికారుల తీర్మానంతోనే అధికారుల సూచనలతోనే నిర్మించామని ఏదిఏమైనా ఉంటే చర్చకు రమ్మని వారు తెలిపారు. ఏదో రాజకీయ లబ్ధికోసం తెలుగుదేశం నాయకులు అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. మురళీరెడ్డి కోసిగి మండల అభివృద్ధికి కృషిచేయం వల్లే వైకాపా పార్టీకి మెజార్టీ వచ్చిందని ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండే నాయకుడు మురళీరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉరుకుంద దేవాలయ కమిటీ మెంబర్ బుల్లి నరసింహులు, మాన్విరోగయ్య, అయ్యప్ప, వాచ్‌మెన్ నారాయణ, వీరేష్, విజయ్‌కుమార్, ఆరోన్ పాల్గొన్నారు.

### యాగంటి ఆలయంలో

# కలెక్టర్ రాజకుమారి పూజలు

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** యాగంటి శ్రీఉమామహేశ్వరస్వామి ఆలయంలో నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి ప్రత్యేక పూజలను నిర్వహించారు. సోమవారంనాడు వారు ఆలయానికి చేరుకోగానే ఆలయ ఈ.వొ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. యాగంటి శ్రీ ఉమామహేశ్వరులకు ప్రత్యేక పూజలను నిర్వహించిన అనంతరం ఆలయ అర్చకులు వారికి ఆలయ మర్యాదలతో సత్కరించి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మౌళీశ్వర రెడ్డి, శివరామిరెడ్డి, ఆలయ అర్చకులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.


కలెక్టర్‌ను సత్కరిస్తున్న ఆలయ అధికారులు

# ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

**ఉయ్యాలవాడ, మేజర్‌న్యూస్ :** శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను మండల వ్యాప్తంగా సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన ఉయ్యాలవాడ కుందు నది తీరాన వెలిసిన శ్రీ వేణుగోపాల స్వామి ఆశ్రమంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను నిర్వహించారు. వేణుగోపాల స్వామికి పంచామృతాభిషేకం, సామూహిక భగవద్గీత పారాయణం నిర్వహించారు. సాయంకాలం స్వామి వారికి ఉయ్యాల పవళింపు సేవ, తోమాల సేవ నిర్వహించారు. అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు. భక్తులందరికీ ఆశ్రమ నిర్వాహకులు భోజన వసతి కల్పించారు.


స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

# మహానందిలో ఘనంగా క్రిష్ణాష్టమి వేడుకలు

**మహానంది, మేజర్‌న్యూస్:** మహానంది మండలంలోని ఆయా గ్రామాలలో క్రిష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. క్రిష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం చిన్నారులకు క్రిష్ణుని వేశాలు, గోపిక వేశాలు వేస్తూ పండుగను జరుపుకున్నారు. ప్రత్యేకించి గోపవరం గ్రామంలో మాజీ ఎంపీపీ నాగమణి, తెలుగుదేశం పార్టీ నాయకులు క్రాంతి కుమార్ యాదవ్‌లు శ్రీ క్రిష్ణుని ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. బొల్లవరం గ్రామంలో చిన్నారులను గోపికలు, క్రిష్ణుడుగా అలంకరించి ఉత్సవాలు నిర్వహించారు.


గోపవరం, బొల్లవరం గ్రామాలలో క్రిష్ణాష్టమి వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

# బాలికల వసతి గృహాన్ని తనిఖీ చేసిన స్పెషల్ ఆఫీసర్

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలో ఉన్న ఎస్సీ బాలికల వసతి గృహాన్ని ఏపీఈ డబ్ల్యూ ఐ.డి.సి,పి లక్ష్మీనారాయణను బాలికల వసతి గృహానికి స్పెషల్ ఆఫీసర్ గా నియమించడంతో సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో హాస్టల్లో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అందుకు విద్యార్థులు ఫ్లోరింగ్ కాంపౌండ్ వాల్ బాత్రూంలు కావాలని వారి దృష్టికి తీసుకువచ్చారు అనంతరం విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని హాస్టల్ వార్డెన్ కు తెలియజేశారు.



# ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**బనగానపల్లె, మేజర్‌న్యూస్ :** బన గానపల్లె మండల పరిధిలోని యనకండ్ల గ్రామంలో శ్రీకృష్ణ మందిరం నందు జన్మాష్ట వేడుకలు యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సోమవారంనాడు ఉదయం 7గంటలకు గోపూజ, గణపతి పూజ, అర్చన, పంచామృతాభిషేకాలు నిర్వహించారు. ఉత్సవ కమిటీ సభ్యులు తానెం బాల సుబ్బయ్య యాదవ్, బాణాల రామసుబ్బయ్య యాదవ్, పెండేకంటి వెంకటసుబ్బయ్య యాదవ్, దాట్ల శ్రీరాముల యాదవ్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు అధిక సంఖ్యలో భక్తులు వచ్చి శ్రీక్రిష్ణ విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీకృష్ణుని ఉత్సవ విగ్రహాలను గ్రామ పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. శ్రీకృష్ణుని కోలాట బృందంచే నిర్వహించిన కోలాటం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. వచ్చిన భక్తులకు మధ్యాహ్నం అన్నదాన వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ నియోజకవర్గ కన్వీనర్ మద్దయ్య యాదవ్, గొర్రెల పెంపకందారుల సంఘం అద్యక్షులు దాట్ల జానకిరామ్ యాదవ్, బాల తిమ్మయ్య యాదవ్, అంకన్న యాదవ్, మస్తాన్ యాదవ్, సుబ్బయ్య యాదవ్, బ్రహ్మం యాదవ్, గీతా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


శ్రీకృష్ణునికి పూజలు నిర్వహిస్తున్న యాదవ సంఘం సభ్యులు

### గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను

# ఎమ్మెల్యే విరుపాక్షి తనిఖీ

## నూతన భవనాల కోసం కృషి చేస్తానన్న ఎమ్మెల్యే

**ఆలూరు, మేజర్‌న్యూస్:** ఆలూరు పట్టణంలో హొత్తి బెలగల్ రోడ్డులోని గురుకుల గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను ఎమ్మెల్యే విరుపాక్షి తనిఖీచేసి విద్యావిధానం పై స్వయంగా విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.సోమవారం ఆలూరులో గిరిజన బాలికల పాఠశాలను ఇటీవల అధికారులు తుగ్గలికి తరలించాలని చూడగా విద్యార్థుల తల్లిదండ్రులు అడ్డుకున్నారు.దీనిపై జిల్లా అధికారులు తో ఎమ్మెల్యే మాట్లాడారు.గిరిజన బాలికల పాఠశాలకు నూతన భవనాలు మంజూరుకు నిధులు ఇవ్వాలని కోరారు.అలాగే విద్యార్థులు ఏదైనా సమస్య మీకు ఏ సమస్య ఉన్నా నేరుగా తనకే ఫోన్ చేయవచ్చు అని విద్యార్థులకు ఫోన్ నెంబర్ ఇచ్చారు. అనంతరం కమ్మటి వర్కర్స్ ఏళ్ల తరబడి ఇక్కడే డైలీ వేజస్ విధానంలో చాలి చాలని వేతనాలతో వంట మనుషులుగా పని చేస్తున్నామని ఏడాదికి ఒకసారి కూడా వేతనాలు ఇవ్వడం లేదని దీంతో కుటుంబ పోషణ భారంగా మారిందని తమను అప్కాస్ విధానం లోకి మార్పు చేసి న్యాయం చేయాలని ఎమ్మెల్యే విరుపాక్షికి వినతి పత్రం అందజేశారు.వారి సమస్యను రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ దృష్టికి తీసుకెళ్ళి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు.అలాగే పాఠశాల సమస్యలపై ప్రిన్సిపాల్ ను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందిస్తున్న భోజన గదిని పరిశీలించి నాణ్యమైన భోజనం అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలూరు మండలం వైసిపి కో కన్వీనర్ వీరేష్,నాయకులు నాగేంద్ర, దేవరాజు,రాముడు వరుణ్, రాజు ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యేకు వినతిపత్రం అందిస్తున్న వంట మహిళలు


పాఠశాల వివరాలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే విరుపాక్షి

# ఘనంగా శ్రీ కృష్ణుడికి పూజలు

**కొలిమిగుండ్ల, మేజర్‌న్యూస్ :** స్థానిక శ్రీ లలితా సుందరేశ్వర స్వామి దేవస్థానం నందు శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రభోదానంద యోగీశ్వరుల వారి ఆశిస్సులతో శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఇందు జ్ఞానవేదిక, ప్రబోధ సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీ కృష్ణ ప్రతిమకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలను పది రోజులపాటు నిర్వహిస్తున్నామని, చివరి రోజు పదవ రోజు అనగా సెప్టెంబరు నాలుగవ తేదీ బుధవారం రోజున గ్రామ ఉత్సవ ఊరేగింపు కార్యక్రమం ఉటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇందు జ్ఞానవేదిక ప్రబోధ సేవా సమితి సభ్యులు సంజీవబాబు, అశోక్, హరి, నవీన్ కుమార్, కుమార్, భీమాంజనేయులు, లోకేష్, ప్రబోద సేవా సమితి సభ్యులు, చుట్టుప్రక్కల గ్రామాలలో మీర్జాపురం, నాయునిపల్లె తదితర గ్రామాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


పూజలందుకున్న శ్రీకృష్ణుడు

# ప్రజలకు మెరుగైన పోలీసు సేవలందిస్తాం : డీఎస్పీ

- నేరాలు, నేరస్తులపై ప్రత్యేక నిఘా
- వినాయక చవితికి చిన్నపిల్లలు తాడు కట్టి చందాలు అడిగితే చర్యలు తీసుకుంటాం
- ప్రశాంత వాతావరణంలో వినాయక చవితిని జరుపుకుందాం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** క్రమ శిక్షణకు మారు, ప్రజల్లో నమ్మకం కలిగిన వారు పోలీసులేనని, అంకితభావంతో విధులు నిర్వహిస్తు మెరుగైన పోలిస్ సేవలందించి ప్రజల మెప్పు పొందుతామని డిఎస్పి రామాంజినాయక్ అన్నారు. సోమవారం స్థానికి డిఎస్పి కార్యాలయంలో పాత్రికేయుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ పోలీసులంటే ప్రజల్లో మరింత నమ్మకాన్ని పెంచి మెరుగైన సేవలందిస్తు నేరాలపై ప్రత్యేక నిఘా ఉంచుతామన్నారు. స్టేషన్‌కు వచ్చిన ప్రతి ఫిర్యాదును పరిశీలించి త్వరతగతిన పరిష్కరిస్తామని, మహిళలు ఎలాంటి పిర్యాదులు అందించిన తక్షణ చర్యలు చేపట్టి న్యాయం చేస్తామన్నారు. క్రికెట్ బెట్టింగ్, జూదం, గంజాయి, సారాయి , వ్యభిచారం చట్టవ్యతిరేకమైె పనులని, వాటి కి పాల్పడితే ఎంతటివారైనా సహించేది లేదని చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. నందికొట్కూరు, ఆత్మకూరు సర్కిల్ పరిధిలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి నేరాలన్నింటిని అదుపులోకి తెస్తామని, అందుకు ప్రత్యేక చర్యలు, నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నేరస్తులు తమ ప్రవర్తలనలో మార్పు తెచ్చుకొని సక్రమమైన మార్గంలో నడుచు కోవాలని సూచించారు. ట్రాఫిక్ అంతరాయం కలుగ కుండా వ్యాపారులు, ప్రజలు సహకరించాలని లేదంటే చర్యలు తప్పవన్నారు. అధికారుల, నాయకుల, ప్రజల సహకారంతో శాంతిభద్రతలకు భంగం కలగకుండా అంకితభావంతో , జవాబుదారిగా ఉంటూ విధులు నిర్వహిస్తామన్నారు. వినాయక చవితి సమీపిస్తుండంతో అందరూ సమిష్టిగా ఎవ్వరికి ఇబ్బంది కలుగకుండా వేడుకలు నిర్వహించుకోవాలని, విగ్రహాలు ఏర్పాటు చేసే వారు పోలీసు అనుమతి తీసుకోవాల న్నారు. వినాయక చవితి పండుగను పురస్కరించుకొని చిన్నారులు రోడ్లపై తాడుకట్టి చందాలు ఉసూలు చే స్తే వారిపై , వారి తల్లిదండ్రులపై చర్యలు తీసుకుంటా మన్నారు. చిన్నారులను సక్రమమైన మార్గంలో నడిపించాల్సిన బాధ్యత తల్లిదండ్రులదేనని, బైక్‌లు ఇచ్చి రోడ్లపై విచ్చల విడిగా తిరిగినా పట్టించుకోక పోతే తల్లిదండ్రులకు శిక్షతప్పదని హెచ్చరించారు. శాంతి భద్రతలను కాపాడేందుకు ప్రతి ఒక్కరు పోలీసులకు సహకరించి ప్రశాంత వాతావరణ నెలకొల్పేందుకు తోడ్పా టును అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐ సురేష్ కమార్‌రెడ్డి, ఇన్చార్జి ఎస్ఐ చంద్రశేఖర్ పాల్గొన్నారు.



పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతున్న డిఎస్పీ రామాంజి నాయక్

# ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు


శ్రీ క్రిష్ణుడు వేషాదారణలో చిన్నారులు

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని కొత్తపల్లి, పెద్ద గుమ్మడాపురం, చిన్న గుమ్మడాపురం, శివపురం, దుద్యాల గ్రామాల్లో క్రిష్ణాష్టమి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. శ్రీ క్రిష్ణుడు విగ్రహానికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో చిన్నారులను శ్రీ క్రిష్ణుడి వేషాదారణలో అలంకరించి పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. చిన్న గుమ్మడాపురం, కొత్తపల్లి గ్రామాలలో శ్రీ క్రిష్ణుడు ఉత్సవ విగ్రహాలను గ్రామంలోని పురవీధుల గుండా బాజా భజంత్రీల నడుమ ఊరేగించారు. అనంతరం కొత్తపల్లిలో రాధా క్రిష్ణ ఉత్సవ విగ్రహాలకు కళ్యాణ మహోత్సవంను జరిపించి అనంతరం సాయంకాల వేళ ఉట్టిని కొట్టే కార్యక్రమం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.


కొత్తపల్లిలో క్రిష్ణాష్టమి వేడుకలలో పాల్గొన్న భక్తులు

# భక్తీ శ్రద్ధలతో శ్రీకృష్ణాష్టమి వేడుకలు

## – యాదవ సంఘం నాయకుల ఆధ్వర్యంలో రథోత్సవం ఊరేగింపు


శ్రీకృష్ణ జయంతి రథోత్సవంవేడుకల్లో యాదవ సంఘం నాయకులు

**ఆదోని, మేజర్‌న్యూస్ :** ఆదోని పట్టణంలోని కార్వన్‌పేటలో వెలసిన శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయంలో శ్రీ కృష్ణ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీకృష్ణాష్టమి సందర్భంగా భక్తులు ప్రత్యేకపూజలు చేశారు. అనంతరం దేవాలయానికి విచ్చేసిన భక్తులకు యాదవ సంఘం నాయకులు అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం వారు ఉట్టి వేడుకల్లో పాల్గొని రథోత్సవాన్ని మేళతాళాలతో, డప్ వాయిద్యాలతో నిర్వహించారు. రథోత్సవంలో చిన్నారులు శ్రీకృష్ణ దశవతారాల్లో వేషధారణ ధరించి ప్రజలను ఆకట్టుకున్నారు. యాదవసంఘం నాయకులురమేష్ యాదవ్, ఉసేనప్ప యాదవ్, భాస్కర్, గోపాల్, శేఖర్, యంకప్ప, రాముడు, లక్ష్మన్న, నాగరాజు, వీరేష్‌లు వేణుగోపాలస్వామి దేవాలయంలో పూజలు నిర్వహించి రథోత్సవంలో పాల్గొన్నారు.


వివిధ వేషధారణల్లో చిన్నారులు

# మదర్‌థెరిస్సా సేవలు ఆదర్శనీయం


బ్లడ్‌క్యాంపు ప్రారంభిస్తున్న దృశ్యం

**కల్లూరు, మేజర్‌న్యూస్:** మదర్‌థెరిస్సా సేవలు ఆదర్శనీయమని పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి అన్నారు. సోమవారం నగరంలోని కేజే రాగమయూరి హాల్‌లో మదర్‌థెరిస్సా 114వ జయంతి వేడుకల సందర్భంగా మెగా బ్లడ్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపును ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా గౌరుచరితారెడ్డి మాట్లాడుతూ మదర్‌థెరిస్సా దేశంలో చేసిన వైద్యసేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో గోవిందరెడ్డి, కేజే రెడ్డి, కార్పొరేటర్లు శ్వేతారెడ్డి, సత్యనారాయణమ్మ పాల్గొన్నారు.

## ఘనంగా జూపాడుబంగ్లాలో

# శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్:** జూపాడుబంగ్లా, తంగడంచ, మండ్లెం, పారుమంచాల, తూడిచర్ల, భాస్కరాపురం ఆయా గ్రామాలలో శ్రీ కృష్ణా జన్మాష్టమి జన్మదిన వేడుకలకు భక్తులు ఘనంగా నిర్వహించారు. జూపాడు బంగ్లాలో యాదవ సంఘం అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో శ్రీ కృష్ణ పరమాత్ముడిని ప్రత్యేకంగా అలంకరించి స్వామివారి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శ్రీ కృష్ణ పరమాత్ముని జన్మదినం సందర్భంగా భక్తులు ఉపవాసముండి ప్రత్యేక నైవేద్యం, అటుకుల బెల్లం కలిపిన వెన్న మీగడ స్వామివారికి నైవేద్యంగా పెట్టి పూజించడం వల్ల స్వామివారి కృపకు పాత్రులమవుతామన్న నమ్మకంతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంకాలం స్వామివారి మూల విగ్రహాన్ని పుర వీధుల్లో మేళ తాళాలు, భాజా భజంత్రీలతో, కోలాటాలతో ఊరేగించారు. అనంతరం స్వామివారి ఉట్టిని కొట్టి సంబరాలను జరుపుకున్నారు.


సంబరాలలో పాల్గొన్న భక్తులు

## డిఎస్పీని కలిసిన మొలగవల్లి టిడిపి నాయకులు

**ఆలూరు, మేజర్‌న్యూస్:** పత్తికొండ డిఎస్పీగా ఇటీవల భాద్యతలు చేపట్టిన వెంకటరామయ్య ను టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి వైకుంఠం ప్రసాద్, జ్యోతి దంపతులు తమ అనుచరులతో కలిసి గజ మాలతో సన్మానం చేశారు. ఆలూరు,పత్తికొండ సర్కిల్ లో సీఐ గా పనిచేసి ఇక్కడే డిఎస్పీగా భాద్యతలు చేపట్టడం ఆనంద దాయకమని అన్నారు.అలాగే మొలగవల్లి కి చెందిన టిడిపి నాయకులు రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శి రాంనాథ్ యాదవ్,మండల కన్వీనర్ అశోక్ యాదవ్, టిడిపి నాయకులు అంజినయ్య, యంకన్న, జలందర్, రామకృష్ణ, మాజీ ఎంపిటిసి గోపాల్, చంద్ర, కిష్టప్ప లు కలిసి డిఎస్పీకి శాలువా కప్పిపూలమాలతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ పత్తికొండ డివిజన్‌లో అసాంఘిక కార్యక్రమాలకు తావు లేకుండా చేయాలని చట్ట వ్యతిరేక పనులు చేయకుండా కక్ష్యలు లేకుండా చేయాలని కోరారు.కార్యక్రమంలో టిడిపి నాయకులు ప్రకాష్, రహమాన్, నాగరాజు, తోక వెంకటేష్, భీమప్పలు పాల్గొన్నారు.


డిఎస్పీని భారీ పూలమాలతో సన్మానించిన వైకుంఠం జ్యోతి, ప్రసాద్ దంపతులు


డిఎస్పీని కలిసిన మొలగవల్లి టిడిపి సాయకులు

# కృష్ణతత్వం అనుసరణీయం: ఎమ్మెల్యే గౌరు

**కల్లూరు, మేజర్‌న్యూస్:** శ్రీకృష్ణతత్వం అనుసరణీయమని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి అన్నారు. నగరంలోని ఇస్కాన్ టెంపుల్, వాసవి నగర్‌లో సోమవారం జరిగిన శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో ఆమె పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరుచరితారెడ్డి మాట్లాడుతూ ఇస్కాన్ టెంపుల్ చేస్తున్న ఆధ్యాత్మిక కార్యక్రమాలు అభినందనీయమన్నారు. అనంతరం ఇస్కాన్ టెంపుల్ ప్రతినిధులు ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డిని సన్మానించారు.


ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

# ఆస్పరిలో ఘనంగా శ్రీ కృష్ణ జయంతి వేడుకలు

## యాదవ సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఊరేగింపు



**ఆలూరు, ఆస్పరి, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన ఆస్పరి పట్టణంలో భీమలింగేశ్వర స్వామి దేవాలయం ఆవరణంలో శ్రీ కృష్ణ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా యాదవ సంఘం నాయకులు కృష్ణయాదవ్, రాఘవేంద్ర, సుదర్శన్, గోపాల్, ఆలూరు యాదవ సంఘం నాయకులు అశోక్ యాదవ్, రాం నాథ్ యాదవ్, అంజినయ్య, యంకన్న, రామకృష్ణ, గోపాల్, కిష్టప్ప, జలందర్ లు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ఉట్టి వేడుకలతో పాటు ఊరేగింపు చేపట్టారు.

# ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** మండలంలోని ఓర్వకల్లు లొద్ది పల్లె ఉయ్యాలవాడహుస్సేనాపురం గ్రామాలతోపాటు మండల వ్యాప్తంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఉదయం నుంచే భక్తులు ఆలయాలకు బారులు తీరారు శ్రీకృష్ణుడు ఆలయాల ముందు భక్తుల రద్దీ నెలకొంది చిన్ని కృష్ణయ్య కు ప్రీతిపాత్రమైన పాలు నెయ్యి వెన్న తదితర ఆహార పదార్థాలను నైవేద్యం సమర్పించడానికి క్యూ కట్టారు. తల్లిదండ్రులు వారి పిల్లలకు కృష్ణుడి వేషం వేసి మురిసిపోయారు. ఆలయాల దగ్గర గ్రామాల్లోని ప్రజలకు భక్తులు అన్నదానం నిర్వహించారు.



# యాదవులకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలి


శ్రీకృష్ణుడి ఊరేగింపు నిర్వహిస్తున్న దృశ్యం

**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్:** నగరంలో శ్రీకృష్ణ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు తెలుగుదేశం పార్టీ యాదవ సాధికారిక సమితి రాష్ట్ర అధ్యక్షుడు వై.నాగేశ్వరరావుయాదవ్ అన్నారు. నగరంలోని రుక్మిణిసమేత కృష్ణుని మందిరంలో శ్రీకృష్ణజయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యాదవ నాయకులు తిమ్మయ్యయదవ్, డాక్టర్ బాలమద్దయ్యయాదవ్, లక్కీటు నరసింహులు, అయ్యన్నయాదవ్, రాజు, రాము, రామారావు, సరస్వతి, శైలజ మాట్లాడుతూ అన్ని రంగాలు అభివృద్ధి చెందాలని, వర్షాలు బాగా కురిసి పంటలు బాగా పండాలని, యాదవులు విద్య, ఆర్థికపరంగా అభివృద్ధి చెందాలి ఆశిస్తున్నట్లు తెలిపారు. అనంతరం శ్రీకృష్ణునికి ఊయల పాటలు, ఊరేగింపు, ఉట్టి కొట్టే కార్యక్రమాలను నిర్వహించారు.

# ఒలంపస్‌లో ఘనంగా కృష్ణాష్టమి సంబరాలు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** నగర శివారులోని పంచలింగాల మాంటిస్సోరి ఒలంపస్ పాఠశాలలో సోమవారం శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు వేసిన శ్రీకృష్ణ, గోపికల వేషధారణలు అందరినీ ఆకట్టుకున్నాయి. శ్రీకృష్ణుడి ముఖ్య ఘట్టాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ కెఎన్‌వి.రవిప్రకాష్ భారతీయ సంస్కృతిలో ప్రధానమైన శ్రీకృష్ణాష్టమి పండుగ ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు.


శ్రీకృష్ణ, గోపిక వేషధారణల్లో చిన్నారులు

# నంద్యాల జిల్లా సీనియర్ చదరంగం జట్ల ఎంపిక పోటీలు


పోటీలు ప్రారంభిస్తున్న జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** నంద్యాల జిల్లా చెస్ సంఘం ఆధ్వర్యంలో సోమవారం రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో సీనియర్ ఓపెన్,బాలికల నంద్యాల జిల్లా చదరంగం జట్ల ఎంపిక పోటీలు నిర్వహించారు.నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు నిజాముద్దీన్, క్రీడా భారతి జిల్లా కార్యదర్శి నిమ్మకాయల సుధాకర్, లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు సోమేశుల నాగరాజు, క్రీడాభారతి కార్యవర్గ సభ్యులు ఎల్లయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ చదరంగం మెదడుకు పదును పెడుతుందని,ఈ క్రీడ వలన బాలలలో మానసిక వికాసం కలుగుతుందని,ఏకాగ్రతపెరుగుతుందని అన్నారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నిజాముద్దీన్ మాట్లాడుతూ చదరంగం క్రీడ విద్యార్థులలో గెలుపు ఓటములను స్వీకరించే మనస్తత్వం, ఓటమి చెందాక తిరిగి గెలవాలనే పట్టుదల పెంచే క్రీడా అన్నారు. నిమ్మకాయల సుధాకర్ మాట్లాడుతూ తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యాలు విద్యార్థులను క్రీడలలో ప్రోత్సహించాలని కోరారు. సోమేశుల నాగరాజు మాట్లాడుతూ నిరంతర సాధన ద్వారా చదరంగంలో మెలకువలను, నైపుణ్యాన్ని పెంచుకోవాలని కోరారు.ఆంధ్ర చెస్సంఘం సంయుక్త కార్యదర్శి ,నంద్యాల జిల్లా చెస్ సంఘం ప్రధాన కార్యదర్శి రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ ఓపెన్ మరియు బాలికల జిల్లా చదరంగం జట్టు ఎంపిక పోటీలలో విజేతలుగా నిలిచిన వారు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.ఈ పోటీలలో నంద్యాల జిల్లా వివిధ పాఠశాలల నుండి 200 క్రీడాకారులు పాల్గొంటున్నారని తెలిపారు.డాక్టర్ రవి కృష్ణ, నిమ్మకాయల సుధాకర్ చెస్ బోర్డుపై పావులు కదిపి చదరంగం పోటీలను లాంచనంగా ప్రారంభించారు.

## శ్రీ సత్య సాయి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**వెల్దుర్తి రూరల్ మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన వెల్దుర్తిలోని శ్రీ సత్య సాయి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో సోమవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. కరస్పాండెంట్ జీవీ. రమణ కుటుంబ సభ్యులు మరియు ఉపాధ్యాయ, ఉపాధ్యాయినుల ఆధ్వర్యంలో పండితులు కేశవ స్వామి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం నిర్వహించారు.పూజ అనంతరము శ్రీకృష్ణుని జన్మ వృత్తాంతం గురించి కరస్పాండెంట్ మాట్లాడుతూ దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ కొరకు శ్రీకృష్ణుడు జన్మించారు. భగవద్గీతను బోధించి ప్రపంచానికి మార్గ నిర్దేశకునిగా, ఆదర్శమూర్తిగా నిలిచారు. పండితుల ఉపదేశానంతరము విద్యార్థులకు మరియు విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రసాదమును అందించారు. తదనంతరము విద్యార్థులు శ్రీకృష్ణునికి సంబంధించిన పాటలకు నృత్య కళా ప్రదర్శనను అద్భుతంగా ప్రదర్శించారు. విద్యార్థినీ, విద్యార్థుల నృత్యాలకు తల్లిదండ్రులు మరియు ప్రేక్షకులు ఆనందముతో పరవశం అయ్యారు. నృత్య కళా ప్రదర్శన అనంతరము, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు ఉట్టి కొట్టే కార్యక్రమంలో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.హెడ్మాస్టర్ గఫూర్,ఏవోప్రభాకర్‌రాజు,డైరెక్టర్‌తిప్పారెడ్డి, ఉపాధ్యాయులు,రఘు,నూర్‌బాషా, సుబ్బన్న, పిఈటీ పరశురామ్, మద్దిలేటి, సాయి, ఉపాధ్యాయినులు నాఫీజ్, రేవతి, షాహదా, రాజ్యలక్ష్మి,లక్ష్మి, షాహీన్, జయ లక్ష్మి, శివ లక్ష్మి, రేష్మ, ఫర్హా, ఏ సుజాత, వి.సుజాత, ఐ.సుజాత, భార్గవి, సునీత. పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీకృష్ణ జన్మదిన వేడుకలు

**చాగలమర్రి,మేజర్‌న్యూస్ :** చాగలమర్రి మండలంలో శ్రీకృష్ణ జయంతి సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఆనందాశ్రమంలో శ్రీకృష్ణ జయంతి సందర్భంగా, కోలా టాలు, ప్రత్యేక పూజలు, నిర్వహించి 108 నదుల నీటితో అభిషేకం చేయడం జరిగింది అనంతరం గ్రామోత్సవం నిర్వహించి శ్రీ కృష్ణుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు చల్ల నాగరాజు యాదవ్, సుబ్బయ్య, శంకర్, గుత్తి నరసింహుడు, రవీంద్రారెడ్డి, కృష్ణ, సురేష్ అప్ప, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


చాగలమర్రిలో శ్రీకృష్ణ జన్మదినం సందర్భంగా గ్రామోత్సవ నిర్వహిస్తున్న దృశ్యం

# అంగరంగ వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**శ్రీకృష్ణ భగవానుడికి విశేష పూజలు.**

**ఉట్టి కొట్టిన యువకులకు బహుమతులు ప్రధానం.**

**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :**

మండల పరిధిలోని హరినగరం గ్రామ సమీపంలోని ఇస్కాన్ అహోబిలం మందిరంలో అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘం ఆధ్వర్యంలో సోమవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీకృష్ణ జన్మాష్టమి పురస్కరించుకుని ఇస్కాన్ అహోబిలం ఇంచార్జి చంద్రకేశవ దాస్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణుని మందిరంలో శ్రీకృష్ణ భగవానుడికి నూతన వస్త్రాలు ధరించి స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం హారతి భజన కార్యక్రమంతో పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఇస్కాన్ భక్తులతో పాటు సమీప గ్రామాల నుండి తరలివచ్చిన భక్తులు పలు పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. సాయంత్రం గ్రూపులు వారీగా యువకులకు ఉట్టి కొట్టే పోటీలు నిర్వహించగా ఈ పోటీలలో రుద్రవరం మండలంలోని టి.లింగందిన్నె, చిత్రేనిపల్లె, ముకుందాపురం ,ఆళ్లగడ్డ మండలంలోని అహోబిలం గ్రామం నుండి నాలుగు గ్రూపులుగా యువకులు పాల్గొని ఉట్టి కొట్టిలో నాలుగు గ్రూపులు గెలిచారని పోటీల్లో గెలిచిన యువకులకు బహుమతులు ప్రధానం చేశామని ఇస్కాన్ అహోబిలం ఇన్చార్జి చంద్రకేశవదాస్ తెలిపారు. రాత్రి 11 గంటలకు శ్రీకృష్ణ అవతారణంలో ప్రత్యేక బాణసంచా ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. రాధా గోవిందులకు మహాశంఖాభిషేక కార్యక్రమంలో నిర్వహించామని తెలిపారు. అంగరంగా నిర్వహించిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలలో పాల్గొన్న భక్తులు కార్యక్రమాన్ని కనులవిందుగా తిలకించాలని పూజా కార్యక్రమాలలో పాల్గొనేందుకు వచ్చిన భక్తాదులకు అన్నదాన కార్య క్రమం నిర్వహించామని ఆయన తెలిపారు. అత్యంత అంగరంగ వైభవంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి సహకరించిన పలువు రు ప్రజా ప్రతినిధులకు పోలీస్ శాఖ వారికి పలువురు పెద్దలకు ఇస్కాన్ భక్తులకు శ్రీ కృష్ణ భక్తులకు కృతజ్ఞతలుతెలిపారు.

# చింతల సుబ్బరాయుడు మృతి తీరనిలోటు

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:**

నంద్యాల పురపాలక మాజీ కౌన్సిలర్, నంద్యాల మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్, నంద్యాల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, నంద్యాల బలిజ సామాజిక వర్గం పెద్దలు చింతల సుబ్బరాయుడు మృతి టిడిపి కి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వెదుర్ల రామచంద్రరావు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఏవిఆర్ ప్రసాద్, నంద్యాల బలిజ సంఘీయుల కళ్యాణమండపం కమిటీ చైర్మన్ వర్ధంశెట్టి రాజారాం, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, బలిజ కళ్యాణ మండపం కమిటీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ గుర్రాల రవి కృష్ణ, నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం సమన్వయకర్త ఎం.పి.వి.రమణయ్య అన్నారు. నిజాలను నిర్భయంగా మాట్లాడే మనస్తత్వం కలిగిన వ్యక్తి,ఇటీవలి ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ విజయానికి విశేషంగా కృషి చేసిన చింతల సుబ్బరాయుడు మృతికు వారి మృతికి తీవ్ర సంతాపాన్ని తెలియజేస్తూ,వారి ఆత్మకు శాంతి కలగాలని,వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుని ప్రార్థిస్తున్నామన్నారు.

## అహోబిలం ఇస్కాన్ మందిరంలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు..

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** మండలంలోని అహోబిలం ఇస్కాన్ టెంపుల్ లో అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘం ఆధ్వర్యంలో సోమవారం శ్రీ కృష్ణాష్టమి పర్వదిన వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఇస్కాన్ అహోబిలం ప్రాజెక్టు ఇన్ ఛార్జ్ చంద్ర కేశవ దాసు ప్రభు మీడియాతో మాట్లాడుతూ ఇస్కాన్ మందిరంలో శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా శ్రీకృష్ణ భగవానులకు విశేష పూజలు నిర్వహించడం జరిగిందన్నారు. ఉదయం హారతి, అనంతరం దర్శన హారతి, మధ్యాహ్నం రాజ భోగ హారతి విశేషంగా నిర్వహించడం జరిగిందన్నారు. పండుగ సందర్భంగా ఉట్టి కొట్టే కార్యక్రమం నర్తనశాల నృత్య నాటిక కార్యక్రమం కూచిపూడి కళాకారులచేత నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా 12,000 మంది భక్తులకు అన్నప్రసాదాలను ఏర్పాటు చేసినట్లు ప్రాజెక్టు ఇంచార్జ్ చంద్ర కేశవ దాస్ ప్రభు వివరించారు.

## శ్రీ భారతి విద్యా మందిరం పాఠశాలలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ పట్టణంలోని శ్రీ భారతి విద్యా మందిరం పాఠశాలలో సోమవారం శ్రీ కృష్ణాష్టమి పర్వదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పండుగ సందర్భంగా పాఠశాల ఆవరణలోని శ్రీ సరస్వతిదేవి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనం తరం పాఠశాల కమిటీఅధ్యక్షుడు,ప్రముఖ పారిశ్రామికవేత్త టీఎంసీ వేణుగోపాల్‌ఆధ్వర్యంలోకమిటీ సభ్యు లు అందరు కృష్ణాష్టమి వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులచే పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. చిన్నారులు శ్రీకృష్ణుడు గోపికల అలంక రణలతో నృత్య ప్రదర్శనలు అందరినీ ఎంతో ఆకట్టుకున్నాయి.శ్రీ సంస్కృతి సంప్రదాయాల మేళవింపులో భాగంగా ఆనంతరం చిన్నారులచే ఉట్టికొట్టే కార్యక్రమాన్ని కూడా నిర్వహిం చారు.పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలు సావిత్రమ్మ, సహాయ కార్యదర్శి రామలింగారెడ్డి, సమితి వైస్ ప్రెసిడెంట్ గంగాధర్, ట్రెజరర్ సుధాకర్ రావు, విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆస్తుల ధ్వంసం, ప్రజల జీవనశైలికి భంగం కలిగిస్తే చర్యలు తప్పవు


మాట్లాడుతున్న డోన్ డి.ఎస్.పి శ్రీనివాస్

**ప్యాపిలి, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఆస్తుల ధ్వంసం, ప్రజల జీవనశైలికి భంగం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని డోన్ డి.ఎస్.పి శ్రీనివాస్ హెచ్చరించారు. స్థానిక పోలీస్‌స్టేషన్ కార్యాలయాన్నిఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ సమీపంలోని లక్ష్మీ నరసింహ ఫంక్షన్‌హాల్ సమీపంలో పైప్ లైన్ కోసం ఎటువంటి అనుమతులు లేకుండా తెదేపా మండల అధ్యక్షుడుగండికోట రామసుబ్బయ్య రోడ్డుని ధ్వంసం చేశారని ఆర్అండ్‌బి అధికారుల ఫిర్యాదు మేరకు అతనిపై కేసు నమోదు చేసినట్లు డోన్ డి.ఎస్.పి శ్రీనివాస్ తెలిపారు. అదేవిధంగా జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రహరీకి అనుకోని ఉన్న బంకును తొలగించాలని సీఐ వెంకటరామిరెడ్డికి ఆదేశించడంతో పంచాయతీ సిబ్బంది వారు బంకును తొలగించారు. ఈ కార్యక్రమంలో ప్యాపిలి సీఐ వెంకటరామిరెడ్డి, డోన్ సిఐలు సీఎం రాకేష్, ఇంతియాజ్ ఖాన్ పాల్గొన్నారు.

## అంతర్జాతీయ సెపక్ తక్రా పోటీలకు శివకుమార్ ఎంపిక



**కర్నూలు స్పోర్ట్స్ మేజర్ న్యూస్ :** థాయిలాండ్ దేశంలోని బ్యాంకాక్ నగరంలో జరగనున్న అంతర్జాతీయ కింగ్స్ కప్ సెపక్ తక్రా పోటీలకు మన రాష్ట్రం నుండి కర్నూలు జిల్లాకు చెందిన సి.శివకుమార్ ఎంపికయ్యారని రాష్ట్ర సేపక్తక్రా సంఘం కార్యదర్శి జి. శ్రీనివాసు లు తెలిపారు కొద్ది రోజుల క్రితమే శివకుమార్ కు సెపక్తక్రా కోటా కింద బాంబేలో ఇన్‌కమ్ ట్యాక్స్ ఆఫీసర్‌గా ఉద్యోగం రావడం జరిగింది. శివకుమార్ గతంలో అనేక అం తర్జాతీయ స్థాయి పోటీలలో భారత జట్టు తరఫున పాల్గొని పథకాలు సాధించిన కారణం గా ఉద్యోగ అవకాశము లభించడం జరిగిందన్నారు. సెప్టెంబర్ ఒకటవ తేదీ నుండి 8వ తేదీ వరకు బ్యాంకాక్‌లో జరగనున్న కింగ్స్ కప్ సపక్తక్రా పోటీలలో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. శివకుమార్ భారత జట్టు ఎంపిక కావడం పట్ల రాష్ట్ర సంఘం ప్రతినిధులు, కర్నూలు జిల్లా క్రీడా సంఘాల అధ్యక్ష కార్యదర్శులు శివకుమార్ కు అభినందనలు తెలియజేశారు.

# యువత ఆర్థికంగా ఎదగాలి

**– టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్**


షాప్‌ను ప్రారంభిస్తున్న ఫిరోజ్

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్:** యువత ఆర్థికంగా ఎదగాలని టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్ అన్నారు. సోమవారం నంద్యాల బాలాజీ కాంప్లెక్స్ నందు ఎస్ఆర్ ఫ్రూట్ జ్యూస్ దుకాణంను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ ప్రజలు, యువకులు చిన్న చిన్న వ్యాపారాలతో ఆర్థికంగా ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ఒకరిపై ఆధారపడకుండా తామే నలుగురికి ఉపాధి కలిగించేలా ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. ప్రభుత్వాలు వివిధ సంక్షేమ పథకాలు, రుణాలు సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. కౌన్సిలర్లు కండే శ్యామ్ సుందర్‌లాల్, నాగార్జున, టీడీపీ పట్టణ అధ్యక్షులు ఖలీల్, నాయకులు బింగుమల్ల శ్యామ్ సుందర్ గుప్తా, నాగరాజు, వాసు, చాంద్, జనసేన పార్టీ క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గీతాసారంతో జీవితసారం చెప్పిన శ్రీకృష్ణుడిని స్మరించుకోవాలి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** గీతాసారంతో జీవిత సారం చెప్పిన శ్రీకృష్ణ పరమాత్ముడిని ప్రతి ఒక్కరు స్మరించుకుని పూజించాలని న్యాయశాఖ మంత్రి ఎన్‌ఎండి ఫరూక్, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డిలు అన్నారు. సోమవారం కృష్ణాష్టమి పురస్కరించుకుని పద్మావతినగర్‌లో ఉన్న శ్రీకృష్ణుని ఆలయంలో శ్రీకృష్ణ టెంపుల్ కమిటీ సభ్యులు, మాజీ కౌన్సిలర్ వాకా శివశంకర్ యాదవ్ మిత్రబృందం ఆధ్వర్యంలో రాష్ట్ర న్యాయశాఖ మంత్రి ఎన్‌ఎండి ఫరూక్, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌ఎండి ఫిరోజ్‌లను ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినం ఇక్కడికి రావడం సంతోషంగా ఉందని ప్రజలకు కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీకృష్ణ భగవానుడు ప్రతి కుటుంబాన్ని ఆనందంతో, ఆరోగ్యంతో, ఐశ్వర్యంతో ఆశీర్వదించాలని కోరారు.


మంత్రి ఫరూక్, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డిని సన్మానిస్తున్న శ్రీకృష్ణ కమిటీ సభ్యులు


కౌన్సిలర్లు కండే శ్యామ్‌సుందర్‌లాల్, నాగార్జున, మాజీ కౌన్సిలర్ విశ్వనాథ్‌రెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

గీతాసారంతో జీవితసారం చెప్పిన శ్రీకృష్ణపరమాత్ముడిని స్మరించుకోవడం అంటే మన కర్తవ్యాన్ని మనం గుర్తు చేసుకుని ముందుకు సాగడమే అన్నారు. ఏ విషయంలో అయినా మనకు స్ఫూర్తినిచ్చే శ్రీకృష్ణ తత్వాన్ని సరిగ్గా అర్థం చేసుకుంటే ప్రతి అంశంలో మనం విజయం సాధించవచ్చన్నారు. అనంతరం కమిటీ సభ్యులు ఫరూక్, బైరెడ్డి, ఫిరోజ్, కౌన్సిలర్లు కండే శ్యాంసుందర్‌లాల్, నాగార్జున, మాజీ కౌన్సిలర్ విశ్వనాథ్‌రెడ్డిలను ఘనంగా సన్మానించి మెమోంటోతో అందజేశారు. ఈకార్యక్రమంలో పార్థసారధి, వాకా వరప్రసాద్ యాదవ్, గోపాల్, అజ్మీర్, మంజుల సుబ్బరాయుడు, జనార్ధన్, పృద్వీరాజ్ యాదవ్, చంద్రస్వామి, బోధనం చంద్రశేఖర్, విజయచంద్రుడు, కమిని మల్లికార్జున, దీపక్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# శిథిలావస్థకు చేరిన సంక్షేమ బాలుర వసతి గృహం

### ఏం జరుగుతుందోనని భయాందోళనలో విద్యార్థులు
### స్లాబ్ నుంచి ఊడి పడుతున్న పెచ్చులు

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** మండలంలోని లొద్దిపల్లె గ్రామంలో ఉన్న ప్రభుత్వ బాలుర వసతి గృహము శిథిలావస్థకు చేరుకొని స్లాబ్ పెచ్చులు కిందకు ఊడిపడుతున్నాయి ఇనుప ఊచలు బయటకి కనిపిస్తూ ఉన్నాయి. వర్షం పడితే స్లాబ్ నుంచి నీరుకారుతున్నది విద్యార్థులు బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదియాల్సిన పరిస్థితి నెలకొంది. వసతి గృహంలో ప్రస్తుతం 112 మంది విద్యార్థులు ఉన్నారు భవనంలో మొత్తం 8 గదులు ఉన్నప్పటికీ సగం గదులకు పైగా పెచ్చులు ఊడి పడిపోతున్నాయి గదులలో స్లాబ్ ఊడిపోయి ఇనుప ఊచలు బయటికి కనపడుతున్నాయి. పక్కనే ఉన్న గ్రామ పాత సచివాలయాన్ని విద్యార్థులకు ఉపయోగించుకుంటున్నారు. 1988లో భవనం నిర్మించారు కనీసం భవనానికి మరమ్మత్తులు లేదా వాటి స్థానంలో నూతన భవనాన్ని నిర్మించాలని గతంలో 150 నుంచి 200 మంది దాకా విద్యార్థులు హాస్టల్ లో ఉండేవారు కానీ హాస్టల్ భవనాన్ని చూసి ప్రస్తుతం విద్యార్థుల తల్లిదండ్రులు హాస్టల్లో చేర్పించాలంటేనే భయపడే స్థితిలో ఉన్నారు. విద్యార్థులకు మంచినీరు త్రాగడానికి మినరల్ వాటర్ మిషన్ కూడా అందుబాటులో లేదు. చుట్టూ పరిసర ప్రాంతాలు పిచ్చి మొక్కలతో నిండి ఉన్నది. వర్షం వచ్చిందంటే స్లాబ్ లో నుంచి నీరు కారణంతో పాటు కిటికీలకు మెస్



కూడా లేక రాత్రి సమయాల్లో దోమల బెడద ఎక్కువగా ఉన్నదని విద్యార్థులు తెలిపారు. ప్రభుత్వం ఉన్నతాధికారులు సంక్షేమ హాస్టల్ పై దృష్టి పెట్టి నూతన భవనం నిర్మించడమా లేక మరమ్మత్తులు చేయడమా చేయాలని విద్యార్థులు సంక్షేమ అధికారులను కోరారు.



# కూలి యాప్‌ను ఆవిష్కరించిన మంత్రి టి.జి భరత్



**కర్నూలు, మేజర్‌న్యూస్ :**ప్రజలకు అన్ని రకాల సేవలను చేరువ చేసేం దుకు రూపొందించిన కూలి యాప్‌ను రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ ఆవిష్కరిం చారు. కర్నూల్లోని రామ్ ఇండి యా స్మార్ట్ డిజిటల్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఈ కూలీ యాప్‌ను తీసుకొచ్చింది. వివిధ గ్రామా ల్లో ఉన్న ప్రజలకు టైలరింగ్, ప్లంబర్, మెడికల్, కిరాణం స్టోర్, హోటల్స్, రోజువారి కూలి, పాల ఉత్పత్తులు, లాయర్స్ ఇలా తది తర సేవలన్నీ సులభతరంగా అందుబాటులోకి తీసుకురావాలన్న ఉద్దేశంతో దీన్ని తీసుకొచ్చా రని మంత్రి చెప్పారు. టెక్నాలజీని అందిపుచ్చుకొని కొత్త యాప్‌లు తీసుకురావడం సంతో షించే విషయమన్నారు. కార్యక్రమంలో కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ కల్యాణ్ పాల్గొన్నారు.

# ప్రతిభా పురస్కారం అందుకున్న జొల్లు రేచల్


అవార్డు అందుకుంటున్న జొల్లు రేచల్



**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** విజయవాడలో తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన ఎడ్యుకేషన్ అండ్ ఎంప్లాయిమెంట్ ఎంపవర్‌మెంట్ మాదిగల అభివృద్ధి సభ ఆధ్వర్యంలో కర్నూలు విద్యార్థిని జొల్లు రేచల్ ప్రతిభ పురస్కారం అందుకుంది. కర్నూలుకు చెందిన కానిస్టేబుల్ రంగన్న కుమార్తె జొల్లు రేచల్ 10వతరగతిలో 593మార్కులు సాధించారు. దీంతో మాదిగల అభివృద్ధి సభ ఆధ్వర్యంలో విద్యార్థిని రేచల్‌కు రూ.50వేలు, మెడల్‌ను అందజేశారు.

# మదర్‌థెరిస్సా సేవలు మరువలేనివి

### - రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్



**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** నోబెల్ బహుమతి గ్రహీత మదర్‌థెరిస్సా సేవలు మరువ లేనివని రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. మదర్ థెరిస్సా 114వ జయంతి ఉత్సవాల ను పురస్క రించుకొని సోమవారం నగరం లోని ఆమ విగ్రహానికి పూలమా లలేసి నివాళులర్పించారు. టీజీ వెంకటేష్ మాట్లాడుతూ దేశానికి సేవలు చేసిన వారిని సందర్భానుసారంగా స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. భారతదేశంలో ఎటువంటి సౌకర్యాలు లేని సమయంలో విద్య, వైద్యం అందించేందుకు మదర్‌థెరిస్సా ఎంతగానో కృషి చేశారన్నారు. ఈ సందర్భంగా నగర శివారులోని అభయగిరి అనాథ శరణాలయానికి రూ.72వేలవిరాళాన్ని నిర్వాహకులకు టీజీ వెంకటేష్ అందజేశారు. మాజీ కార్పొరేటర్ సురేంద్ర, విజయ్‌కుమార్‌రెడ్డి, అభయగిరినాథ శరణాలయం చిన్నారులు పాల్గొన్నారు.

### జిఆర్‌పి రైతులను ఆదుకోవడంలో

# ప్రభుత్వం విఫలం


2 పంప్‌హౌస్ లో జరిగిన దొంగతనం వివరాలు తెలుసుకుంటున్న మాజీ ఎంపి బుట్టా

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** గురు రాఘవేంద్ర ఎత్తిపోతల పథకాల కింద ఉన్న ఆయకట్టు రైతులను ఆదుకోవడంలో పాలక ప్రభుత్వం విఫలం చెందింది అని ,తుంగభద్ర వరద జలాలు ఒడిసి పట్టి చెరువులు నింపకుండా నిర్లక్ష్యం చేశారు కావున ఖరీఫ్ రైతులకు సాగునీటి శాపాలు అందించారంటూ కర్నూలు మాజీ ఎంపి, ఎమ్మిగనూరు వైకాపా సమన్వయకర్త బుట్టారేణుక అధికారులు, పాలక ప్రభుత్వం తీరుపై ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఆమె నందవరం మండలంలో ఉన్న మాచాపురం చెరువు, స్టేజ -1 పంప్‌హౌస్ లతో పాటు పూలచింత స్టేజ్-1 పంప్‌హౌస్, చెరువులను పరిశీలించారు. అక్కడి రైతులు పడుతున్న కష్టాలను తెలుసుకున్నారు. అక్కడే ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ తుంగభద్ర వరద జలాలు కళ్ల ముందే వృదాగా కడలి పాలు అవుతున్నా వాటిని గురురాఘవేంద్ర ఎత్తిపోతల పథకాలతో నింపకుండా జిఆర్‌పి అధికారులు నిర్లక్ష్యంకు సాక్షంగా రైతుల పంటలు వాడు పట్టే పరిస్తితులు నెలకున్నాయన్నారు. నెలన్నర రోజుల క్రితం జిఆర్‌పి పథకాల్లో దొంగలు పడి విలువైన కాఫర్ దొంగలించుకెళ్లితే నేటికి వాటిని మరమ్మత్తులు చెయ్యకుండా ఎందుకు నిర్లక్ష్యం చేశారన్నది పాలకులకు, అధికారులకే తెలియాలన్నారు. మాచాపురం చెరువుకు నీరు మళ్లించాలంటే నదికైరవాడి దగ్గర తుంగభద్ర నది



సమీపంలో ఉన్న పంప్‌హౌస్ ఫుట్‌బాల్ ఎత్తును తగ్గించాలి అని డిమాండ్ చే శారు. మాచాపురం చెరువులో నీరు ఉండాల్సిన స్థానంలో ఖాళీ భూమిపై మనుషులు నిలబడ్డాం అంటే ఈ ప్రభుత్వానికి ఎంత

- ★ చలించని పాలకుల వల్లనే వరద నీరు వృదా
- ★ దొంగలు పడి నెలలు గడిచినా ఎందుకు మరమ్మత్తులు చెయ్యలేదు
- ★ ఒక్క పంటకు నీరువ్వలేకపోతున్నారా..?
- ★ తక్షణమే నీరు అందించి అన్నదాతను ఆదుకోవాలి
- ★ కర్నూలు మాజీ ఎంపి బుట్టారేణుక

మాత్ర రైతులపై చిత్తశుద్ధి ఉందో అర్థం అవుతుందన్నారు. దొంగలించ బడ్డ పాఫర్ వైర్ స్థానంలో కొత్తది అమర్చడంతో పాటు విద్యుత్ మోటార్లు తక్షణమే మరమ్మత్తులు చేయించి అన్నదాతలను ఆదుకోవాలన్నారు. తుంగభద్ర జలాలు సముద్రం పాలు కాకుండా జిల్లా పశ్చిమ రైతులను ఆదుకునేందుకు


మాచాపురం చెరువు పరిశీలిస్తున్న బుట్టా రేణుక

ఉపయోగించాలన్నారు. అవసరం అయితే జిఆర్‌పి పథకాలను సవ్యంగా నిర్వహించేందుకు రైతు కమిటీలు ఏర్పాటుచెయ్యాలని డిమాండ్ చేశారు. రైతులను ఆదుకోని పక్షాన ఆందోళనలు చేపడతాం అన్నారు. ఈ సందర్భంగా జిఆర్ జి అధికారులతో చరవాణిలో మాట్లాడుతూ రైతుల సమస్యలు వివరించారు. ట్రాన్సఫార్మర్ల రిపేరి వెంటనే చెయ్యించాలన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున రైతులు, వైసిపి కార్యకర్తలు అరలి వచ్చి బుట్టా పర్యటనను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో బుట్టా నీలకంఠప్ప, గడ్డం నారాయణరెడ్డి, కనకవీడు లక్ష్మికాంతరెడ్డి, ముగతి విరుపాక్షి, చుక్కా లింగమూర్తి, మాచాపురం కోటేష్, సోమలగూడూరు వెంకటేశ్వరరెడ్డి, చాంద్‌బాషా, ప్రభాకర్, ఎంపిటిసిలు అతావుల్లా , విజయమోహన్ రెడ్డి, బుగడి ఈరన్న, నాగలదిన్నె తిమ్మప్ప, పెద్దకొత్తి సర్పంచ్ శివన్న, ఎమ్మిగనూరు వైకాపా నాయకులు మహబూబ్‌బేగ్, తదితరులు పాల్గొన్నారు.